# ఇంగ్లీషు పిచ్చి

[ చిన్నకథ ]

'అది కమల చదువుకొన్న ఇంగ్లీషుచదువు ఫలితముగాని సాంప్రదాయమైన కుటుంబములో జనించిన కమల కటువంటిబుద్ధులు పుట్టునా?'

రచయిత:

మల్లాది శివరామకృష్ణ

౧

శ్యామసుందర్రావు చెన్నపురి ప్రెసిడెన్సీ కాలేజీలో బి.ఎ. సీనియర్ చదువుతున్నాడు. అతని స్వగ్రామం కాళహస్తి దగ్గరగా ఉన్న ఒక కుగ్రామం. తండ్రి చాలా ధనవంతుడు. విశేషించి తన జీవితమంతా వర్తకవ్యాపారాదులలో చెన్నపురిలోనే తర్లించేడు. తిరువల్లిక్కేణిలో విశాలమైన భవనంకూడా కొన్నాడు. శ్యాముడికి మూడేళ్ళయినా నిండకుండానే కాలంచేసేడతడు.

శ్యాముని మేనమామ చెన్నపురిలోనే హైకోర్టువకీలుగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఈతని కుమార్తె రాధ. చిన్నప్పట్నుంచీ రాధాశ్యాములిద్దరూ ఒక ఊళ్లోనే వుండడంచేత చాలా అన్యోన్యంగా ఉంటోండేవారు. మేనరికమే చేసుకోవాలి కొడుక్కని శ్యాముడితల్లి అతనికి పన్నిండేళ్లురాగానే రాధనిచ్చి పెళ్ళి చేయించింది. పెండ్లయిన రెండుమూడేళ్ళకే శ్యాముడి తల్లికూడా పోయింది. మేనమామగారిల్లయినా శ్యాముణ్ణి ఇక్కడికివచ్చి ఉండమంటే మొహమాటంచేతనో, లేక లోకువైపోతానని భయంచేతనో అత్తారింట్లో వుండకుండా స్వంతయింట్లోనే వుంటోండి హోటలు భోజనంచేస్తోండేవాడు.

ఇదంతా చూసి శ్యాముడి మేనమామ రాధ యీడేరగానే కార్యంచేసి శ్యాముడివద్దకే పంపించేడు. అంతా రెండేళ్ళయి, శ్యాముడికి రాధంటే ప్రేమేకాని పట్నవాసంలో పుట్టి పెరిగినదైనా ఇంగ్లీషు నేర్చుకోలేదనీ, ఫేషనబుల్ గా అనగా నవనాగరికంగా వుండి నలుగురు స్నేహితులతోటీ కలిసి తిరగదనీ మనస్సులో కొంచెం కష్టంగావుండేది. రాధ సంస్కృతాంధ్రాలలోనూ, వీణాగానంలోనూ మంచి ప్రవీణురాలు; అంత బంగారుబొమ్మ కాకపోయినా చామనచాయ. కళగల కన్నులూ, కోలముఖం గలిగి ఇం

కోమాటు చూడాలనిపించేమనిషే.
ప్రక్కలవాళ్ళందరూ 'రాధ ఎంత
నైందో! పెద్ద దిక్కులేకపోయినా
లా తెలివితేటలతో సంసారం దిద్ద
కాలక్షేపం చేస్తోంద'నేవారు. శ
డా మెని మనసా ప్రేమించినా ఇం
నేర్చుకోలేదనీ, పల్లెటూరిపిల్లలాగుం
దనీ ఈకాలపు సంఘంలో తన
విద్యావంతులచెంత మసలడానికి
మనిషి కాదనీ సాదిస్తోండేవాడు.
తెలిపైందికనక ఆ నూటిపోటిమా
కేదోవిధంగా సమాధానం చె
స్తోండేది.

క్రమంగా శ్యాముడిఇంగ్లీషుపిచ్చె
వైంది. ఒకనాడు శ్యాముడిలా
తోంటే రాధకి వుడుకుమోత్తనమె
'మీకంత ఇంగ్లీషుపెళ్లామే కావాల
బీచికెళ్ళి ఏతెల్లదొరసానో ఒక
పెళ్ళాడండి; నేనేంవద్దన్నానా?' అ
శ్యాముడిమనస్సు చివుక్కుమంది.
వెంటనే ఏదో వింతభావం అతనిమన
నావరించింది. ఆవేళల్లా ఏదో ఆ
చిస్తూనే కూర్చుని ఆమె మనోభావం
శాంతంగా ఉన్నప్పుడు గ్రహించా
నిశ్చయపరచుకున్నాడు. ఆలోచనా
రితమైన అతనిమనస్సులో భావాన్ని రా
అప్పుడే గ్రహించింది. నాటిరాత్రి, రా
తనన్నమాటలకి చాలానొచ్చుకున్నాడ
భర్తని క్షమాపణ వేడుకుంది. శ్యాము
'రాధా! నేను ఇంగ్లీషుభాషలో మే
కవులైన కీట్సు, షెల్లీ, మిల్టన్, షే
పియర్ మొదలైనవాళ్ళ గ్రంథాలన్నీ
చదివేను. ఆభాషలో వున్నంతరసం, భ
వగాంభీర్యము మనభాషల్లోలేవు సుమీ
అదీగాక నాస్నేహితులందరికీ నేనంటే
చాలా గౌరవం; నిజంగా నీవంటి భ

...త్రతో నేను వాళ్ళదగ్గర తలెత్తుకు తిరగకుండా వున్నాను. ఒక్కమాటు నాకేవచ్చి నా స్నేహితుల ఇళ్లల్లో వాళ్లెలా నడుచుకుంటున్నారో చూస్తైనా నేర్చుకోందూ!' అన్నాడు.

'ఒకళ్ళని చూసి నేను నేర్చుకోనక్కరలేదుగాని మీరు మన దేశభాషలేమీ చదవకుండా ఇంగ్లీషు మహాదొడ్డభాష, అంకేమీ దానితో సమానంకానేరదం న్యాయ్యంకాదు. ఇంగ్లీషు గొప్పభాషే కావచ్చు. కాని ఆ రెండవ విషయం మీరు మన దేశభాషలు చదవండే అనదగ్గది కాదు.'

'అయితే నా ఆకాశహర్మ్యాలన్నీ కూలిపోవలసిందేనా' అన్నాడు శ్యాము.

రాధ మాట్లాడలేదు. ఏదో దీర్ఘాలోచనలో వుండి అలాగే నిద్రపోయింది.

## ౨

ఆవేళ శనివారం కాలేజీకి సెలవు. శ్యాముడు తన స్టడీరూములో కూర్చుని పేపర్లన్నీ చదువుతున్నాడు. మూడు గంటలు కాగానే రాధ కాఫీ ఫలహారాలు తీసుకురమ్మని వంటలక్కతో చెప్పి శ్యాముడిని కాఫీకాహ్వానించింది.

ఇద్దరూ ఫలహారంచేస్తోండగా రాధ 'మీకొక శుభవార్త చెపితే నాకేమిబహుమానం చేస్తారు?' అంది.

'ఏమిటి ఆశుభవార్త?'

'మీ వుద్దేశాలు కొనసాగడానికి తగిన సాధనం కనిపెట్టేను?'

'ఏమిటది, ఇంగ్లీషు నేర్చుకుంటావేమిటి కొంపదీసి?'

'నేనింగ్లీషు నేర్చుకోనూలేను; నేర్చుకుంటేమాత్రం మీమొగాళ్ళతో సమానంగా తిప్పుకుంటూ తిరగడం నాకెలా వస్తుంది?'

'అయితే ఏమిటా సాధనం?'

'తొందరెందుకూ?' అంటూ రాధ ఒక చిన్నఫొటో శ్యాముడిచేతికిచ్చింది.

'ఎవరిది? కాలేజీగరల్ వేషంలో వున్న మిస్ జుబేదాలా వుంది.'

'మీరన్నట్టు మిస్ జుబేదా కాకపోయినా కాలేజిగరలే! మాపింతల్లి కూతురు కమల. క్రిస్టియన్ కాలేజీలో ఇంటర్ సీనియర్ చదువుతోంది. దీన్ని మీ ఇంగ్లీషుభార్యని చేసుకోమని నా ప్రార్థన.'

'రాధా! నువ్వు ఆలోచించుకునే అంటున్నావా యీమాటలు?'

'ఆ!, ఆలోచించేను. ఇదంతే నాకు ప్రాణం. నిన్నమీరు కాలేజీకెళ్లేక మా పింతల్లితోటీ, కమలతోటీ కూడా ఆలోచించేను. దానికి మీలాంటి భర్త కావాలి; మీకు దానిలాంటి భార్య కావాలి. మీ ఇద్దరి వుద్దేశాలూ నెరవేరడానికిదే వుపాయం.'

'నాకు నువ్వుండగా మళ్ళీ ఇంకో భార్యెందుకు? అయినా కోరి సవతిని తెచ్చుకునే నీవంటి వెర్రిదాన్ని నేనెక్కడా చూడలేదు.'

'భార్యాధర్మం భర్తని సంతోషపెట్టడం. నేను మీభార్యనయీ నిమ్మల్ని సంతోషపెట్టలేక పోతున్నాను. అంచేత యీవిధంగా నాధర్మం నెరవేర్చుకోదలుచుకున్నాను. నన్ను మీరనుగ్రహించి కమలని పరిగ్రహించక తప్పదు. రాత్రి దాన్నిక్కడికి రమ్మని ఫోను చెయ్యనా?'

'ఏమో నీయిష్టం నీకెక్కడో మతిపోతూన్నట్లుంది.' అని నసిగి శ్యాముడు టెన్నిసుకి బయల్దేరడానికి కారెక్కేడు. కాలేజీకెళ్ళి టెన్నీసాడడానికి మనస్కరించక బీచివేపు కెడుతూ డ్రైవర్ని అమ్మగార్ని ఎడ్రసడిగి మైలాపూరు తీసికెళ్ళమన్నాడు మోటారు. తాను మెరీనా బీచి ఇసకలో నడుస్తున్నాడు. సముద్రంలో కెరటాలు తుళ్ళిపడుతూన్నట్లే అతని మనస్సులోకూడా భావాలు వెల్లివిరిసిపోతున్నాయి.

## ౩

రాత్రి ఏడుగంటలకి శ్యామసుందరరావింటికొచ్చేటప్పటికి మిస్ కమలం ఇక్కడే వుంది. కమలకి 17-వ ఏడు. ఆమె తండ్రి మాధవరావుగారు సెక్రెటేరియట్లో చిన్నఉద్యోగం చేసి రిటైరయ్యేరు. కట్టి రిఫార్మరవడంచేత కమలకి చదువుచెప్పించి తన ఇష్టమొచ్చిన వరుణ్ణి ఎంచుకుని పెళ్ళిచేసుకోమన్నాడు. కమలం మంచి రూపవతి; శ్యాముడన్నట్లు నిజంగా మిస్ జుబేదాలాగే వుంటుంది. తెలివితేటల్లోను చదువులోనూ కూడా చాలా చురుకైందే.

ఇదివరకు శ్యాముడు రెండుమూడుసార్లు కమలాన్ని చూసినా వివాహితయే అని భావించేడు. ఇప్పుడు నవనాగరిక వేషంతో (అనగా ఒకపొట్టిచేతుల సిల్కు జంపరు, ఊదాసిల్కుచీరగట్టి ఎత్తు మడమలజోడూ, సినీమాతారలసైజు లోలాకులూ తిలకరహితమై ఫ్రెంచి చాక్ పౌడరుతోనూ ఛెర్రీబ్లాజంతోను ఉన్న ముఖారవిందం వగైరాలతో) వున్న కమలాన్ని చూసి ముగ్ధుడైపోయేడు. ముగ్గురూ హాల్లో రౌండుటేబిల్ దగ్గర కూర్చున్నారు. రాధ కమలని తనపింతల్లి కూతురిగా ఎరుకపరచింది. ప్రత్యభివందనాలైన తరవాత శ్యాముడు ఆమె చదువునిగురించి, తండ్రి అభిప్రాయాలూ ఇంకా అవీ ఇవీ ఏవేవో అడిగేడు కమలని. అన్నీ ఇంగ్లీషునే. కమల ఈకాలపు

కాలేజీగరల్ గనుక అన్నింటికీ నదురూ బెదురూ లేక సమాధానం చెప్పింది. శ్యామ రాధని చూచి మేం ఇంగ్లీషులో పరిహాస్యాలు మాట్లాడుకోవడంలేదు నీకు తెలియడంలేదేమో అని ప్రస్తావన తెలుగులోకి మార్చేడు. కమల కింకా బి. ఎ. దాకా చదవాలని ఉన్నట్లు, భరతనాట్యంలో అభిలాష ఉన్నట్లూ గ్రహించేడు.

ఆ వేళ, ఆమర్నాడు ఆదివారం వీరు ముగ్గురూ సినిమాలు చూస్తూ ఏవేవో ప్రస్తుత సాంఘిక పరిస్థితులూ చర్చించుకుంటూ అతిసంతోషంగా గడిపేసేరు. నాటిసాయంత్రం ముగ్గురూ కలిసి మాధవరావుగారింటికి వెళ్లేరు. కమలా శ్యాముల అభిప్రాయము ఏకీభవించుటచేతను, రాధయే పూనుకుని ఈవిషయమై గట్టిగా ప్రయత్నంచేయుచుండుటచేతను వివాహం నిశ్చయమైంది.

దగ్గరలోనున్న ఒక సుముహూర్తమేర్పరచి మాధవరావుగారు కమలని శ్యామసుందరరావుకిచ్చి పెళ్ళిచేసారు. ఏమీ ఆట్టహాసం లేకుండా నాగరికపద్ధతిని ఒక్కరోజులో వివాహమైపోయింది. వెంటనే పునస్సంధానంగూడాచేసి కమలని అత్తారింటికి పంపించేరు. కమలా శ్యాముడూ ప్రతిరోజూ కారులో బయల్దేరి ప్రెసిడెన్సీ కాలేజిలో శ్యాముడుదిగి కమలని క్రిస్టియన్ కాలేజీకి తీసికెళ్ళమని కారు డ్రైవరుతో చెప్పి పంపించేవాడు. రావడంగూడా రోజూ అంతే. శ్యాముడు భార్యాద్వయంతో ప్రపంచంలోని ఆనందం, సౌఖ్యం గుత్తకుపుచ్చుకున్నాడు.

౪

ఆయేడాది గడిచింది. శ్యాముడికి రాధయందు ప్రేమతగ్గినట్లు కనిపించకపోయినా కమలంతోనే విశేషకాలం గడుపుతున్నాడు. కమల ఆయేడు ఇంటరు ప్యాసయింది; శ్యాముడుకూడా బి. ఎ. ప్రెసిడెన్సీ ఫస్టులో ప్యాసై ఎం. ఎ. లో చేరేడు ప్రెసిడెన్సీ కాలేజీలో. కమల కూడా బి. ఎ. చదవడానికి ప్రెసిడెన్సీ కాలేజీలోనే చేరింది.

ఆయేడు క్రిస్టమసుకు మద్రాసులో విమలేందుబోసు భరతనాట్యప్రదర్శనాలిస్తున్నాడు. కమల, రాధ, శ్యాములు ముగ్గురూ కూడా ప్రతిప్రదర్శనమూ చూచివచ్చేవారు. ఆభరతనాట్య ప్రదర్శనాలూ, బోసునటనాధురీణత చూచి కమల చాలా సంభ్రమాశ్చర్యాలకు లోనయింది. బోసుగారిని ఒకసారి బసవద్ద కలుసుకుని విశేషసంగతులు తెలుసుకోవాలని బుద్ధిపుట్టింది కమలకి. ఒకనాడు కమల, శ్యాముడు కలిసి శ్రీబోసుగారిని దర్శించేరు. బోసు పాతికేండ్ల కుఱ్ఱవాడు. చాలా చురుకైనవాడు. నిజంగా అతడు శివతాండవంచేసేటప్పుడు చూచి తీరవలసిందే.

అతడు తను ఇకమీదట ఈయాత్ర చాలించ దలచుకున్నట్లున్నూ తనదేశీయుల కోర్కెపై బెంగాలులో నొక నాట్యకళాశాల స్థాపించదలచుకున్నట్లును తెలియపరచేడు కమలకి. కమల తానుకూడా ఆనాట్యకళాశాలలో చేరి భరతనాట్యం నేర్చుకోవలెనని అభిలాషపడింది. అంతటితో కాలేజీ చదువుకు స్వస్తిచెప్ప నుద్దేశించింది. కమల చదువుకొన్న భార్య; శ్యాముడు ఏమనగలడు గనుక? సరేనని శ్రీబోసుగారితో కమలను నాట్యకళాశాలలో చేరు నిమిత్తము పంపించినాడు, కలసిన ఖర్చులు వగైరాలకు తగినంత ధనమిచ్చి.

ఆరునెలలు గడచినవి. శ్రీవిమలేందు బోసు శిష్యురాలైన శ్రీమతి కమలాదే యొక్క నటనాసామర్థ్యమును పత్రి లన్నియు నుద్ఘాటించినవి. కమల కీవర ఆంధ్ర, కర్ణాటక, హిందూస్తానీ గా ములందు కొంత ప్రవేశమున్నది. ఇప్పు బెంగాలీ సంగీతముకూడా నేర్చుకుం గురువు నమించిన శిష్యురాలయింది. రవీ ద్రకవీంద్రుడీమె నటనాకౌశలము చ్చుకొని యాశీర్వదించినాడు. ఈ త హిందూస్థానమున పెక్కుచోట్ల కమల దేవి నృత్యప్రదర్శనములు జరిపినది. కో కొలది జనులు చూచి మెచ్చుకొని వేలకువేలు రూప్యములు ధనవర్ష కురిసింది.

ఇట్లు హఠాత్తుగా పైకివచ్చి కీ పొందుచున్న కమలాదేవికై అనే ఫిల్ముకంపెనీలు పోటీపడినవి. మాకం నీలో నెలకు రెండువేలిచ్చెదనని యొకరు మాకంపెనీలో ఇరువదిఅయిదు వం లిస్తామని రవీంద్రునిచే సిఫారసు ఉత్త ముతో నింకొకరు, మరియొకరు శ్రీవి లేందు బోసుచే సిఫారసుచేయించి ఆమె కొరకై ప్రయత్నించేరు. ఆఖరు కమలాదేవి నెలకు ముప్పదియైదువంద లొప్పున జీతము తీసికొనుచు న్యూథియే టర్సువారి ఫిల్ములలో నటించుచున్నది.

కమలాదేవితో విమలేందుబో నాట్యకళాశాలలో విద్య నేర్చిన సు బోసు అను బెంగాలీయువకుడే కమ దేవి నటించు ఫిల్ములలో నాయక పా ధారి. ప్రతి ఫిల్ములోను వీరిరువురు యికా నాయకులు. ఫిల్ముగను వ గాబట్టి చెప్పనవసరమేలేదు. క్రమక్ర ముగా సుశీలబోసు ఈ కమలాదేవి

'రులను ప్రేమించుకొనదొడగిరి.

* * *

ఒకనాటి యుదయము మద్రాసులో
్యామసుందరరావు గదిలోకూర్చుండి
మువుకొనుచుండగా ఒక పెద్దకవరు
త్తరమతనికి వచ్చినది. అది శ్రీమతి
మలాదేవివద్దనుంచి. అందలి ముఖ్యమైన
ుయా లేమనగా ఆమె కళాపోషక
త్తిలో తన జీవితము నెరపగోరి ఫిల్ము
లో నటించుచుండుటచే శ్యామసుందర
వుతో కాపురముచేయుట పొసగదనీ,
మె అతనిభార్యగా వుండుట పొసగ
, ఈవిషయములతనికి తెలుపుటకు
ను చాలా విచారించుచుంటిననీ వ్రా
లతోనున్న జాబది. ఆఉత్తరముచూడ
నే శ్యామసుందరునికి మతిపోయినది.
గ్లీషువ్రారా చదువుకొని నాగరికత,
రయుగ సంఘమర్యాద తెలిసినదని మో
పడి చేసికొన్న భార్య తన్నిట్లు మోస
చ్చునని కలనైన అనుకోలేదు.

రెండుదినములైన పిమ్మట న్యూథియే
ర్సువారి ఫిల్ములలో నటించు సుప్రసిద్ధ
కీనటులగు సునీలబోసు కమలాదేవిగా
వివాహము న్యూథియేటర్సు స్టూడి
రాలో అత్యంతవైభవముగా జరిగిన
కలకత్తాపత్రికలు ఉద్ఘోషించేయి.
భార్యాభర్త లిరువురును తమ జీవిత
ను కళాపోషణయందే గడుప నిశ్చ
ంచేరని కూడా తెలసినది.

⁂

ఈవార్త విన్నపిమ్మట శ్యామసుందర
వు మొగమెత్తుకుని తిరుగలేక పోయి
డు. కమల ఉత్తరంవ్రాసినప్పుడే ఈ
షయ మామె తండ్రితో చెప్పి ఆయనచే
ప్పింపవలెనని యెంచినాడు. కాని
తలో ఇంతగా పరిస్థితులు ముదిరిపోవు
నని తెలిసికొనలేక పోయినాడు. ఇంత
కును ఆమె ఇంగ్లీషుచదివి పాశ్చాత్య
స్త్రీవలె సంఘమున మసలుట బాగుగా
తెలిసిన నారీమణి. అట్టినామె తండ్రి
చెప్పిన మాటకూడ పాటించుననుమాట
యేమున్నది ?

శ్యామసుందరుడు భార్య రాధ మొగ
ము చూడలేకపోయినాడు. తప్పించుకుని
తిరుగ నూహించినాడు. కాని రాధ
భర్తయొక్క మనస్సును గ్రహించినది.
నాటిరాత్రి రాధ భర్తచెంత జేరి 'నాధా!
మీరు విచారించి ఫలితమేమి ? అది
కమల చదువుకొన్న ఇంగ్లీషుచదువు ఫలి
తముగాని సాంప్రదాయమైన కుటుంబ
ములో జనించిన కమల కటువంటి బుద్ధు
లు స్వతహా పుట్టవని ఊరడించెను.
శ్యాముడు 'రాధా! నాకు బుద్ధివచ్చినది,
క్షమింపుము. నిజముగా నీవన్నట్లది ఆం
గ్లనాగరికతాఫలితమే సుమీ నాకింతటి
తో ఆ యింగ్లీషుపిచ్చి వదిలింది. నేటినుం
డియు నేను హైందవనాగరికత, మాతృ
భాషాభివృద్ధి, నిమిత్తమై నాజీవితము
ధారపోయ వ్రతము పూనితిని' అని
ప్రతిజ్ఞచేసెను.

ఒకనాటి మధ్యాహ్నము శ్యాము
డాంధ్రమహాభారతము చదువుచు 'రా
ధా! ఒకసారి నేను పాశ్చాత్యభాష
యైన ఇంగ్లీషులోనున్నంతరసవంతమైన
కథనము, భావగాంభీర్యత మనదేశీయ
భాషలలో లేవంటిని. అప్పుడు నువ్వే
మన్నావో జ్ఞాపకమున్నదా? ఇంగ్లీషు గొ
ప్పభాషే కావచ్చుకాని దేశీయభాషలు
చదవకుండా ఇతరభాషలు దానితో సరి
కావన్న నాయుద్దేశము సరికాదని నువ్వు
ఖండించేవు. నీఆమాటలలోని అర్థము
నాకు నేటికి తెలిసినది. మనదేశీయభా
షలు, మన హైందవనాగరికతకును
వేరేమియు ఉపమించుటకైనా తగవు!
నిజముగా ఆదమయంతీ,ద్రౌపది, చంద్ర
మతి సదృశమైన నువ్వు నాకు భార్యవు
కావడంచేతను ఈసంగతులు నేను గ్ర
హించగలిగేను' అన్నాడు. ఆదంపతులు
నేటికీ మాతృదేశసేవయందే కాలం
గడుపుతున్నారు.


## ఆలసించిన దొరకని హాస్యగ్రంథాలు

5 అణాల పోస్టుబిళ్లలు పంపితే

1. పెళ్లాన్ని ఎలాపిలవడం 2. అనుమానాలు ఆయన - ఆవిడ, 3. ధ్రువ, 4. చింకిజోడు, 5. తాళంచెవి తగాదా.

అనే ఐదు కడుపుబ్బ నవ్వించు హాస్యగ్రంథాలు పోస్టేజి మేమే భరించి మీకు పంపిస్తాము.

— నేడే పంపించండి —

ఆంధ్రభూమి బుక్కుడిపో, వేపేరి పోస్టు, మద్రాసు.